తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
29 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# కాంగ్రెస్ సర్కార్ తోనే సంక్షేమం

**కనగర్తి లో రూ. 24.30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు**

**మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘం భవనం ప్రారంభోత్సవం**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం రూ 24.30 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవనం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల భవనాలు నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో తాను శాసనసభ్యుడుగా ఎన్నికైనప్పటి నుండి రూ. 1.03 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్ర మాలను ప్రతి కుటుం బానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు.సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అల్ల సుమన్ రెడ్డి, చికట్ల మండేయ్య, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్,, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

**ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదూ**

**శాంతియుతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి**

**పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద సోమవారం రోజున బతుకమ్మ వేడుకలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లను పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలను అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పండుగల సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ ఎ.ఈ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పేషంట్‌కు ఆర్థిక సహాయం..



**గోదావరిఖని, జనంసాక్షి :** రేగడి మద్దికుంటకు చెందిన మద్దెల సుగుణ గత సంవత్సర కాలం నుండి గర్భసంచి క్యాన్సర్ తో బాధపడుతుంది పేదరికం కారణంగా సరైన చికిత్స అందించకుండా ఉండడంతో వ్యాధి తీవ్రత పెరిగింది.మంచాన పడిన సుగుణకు, భర్త అనారోగ్యం తోడవడంతో దిక్కుతోచని పరిస్థితిలో వీరి కుటుంబం ఉంది. నీడ సంస్థ సభ్యుడు రఫీ ద్వారా విషయం తెలుసుకున్న నీడ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్‌గౌడ్ తక్షణమే క్యాన్సర్ చికిత్స కోసం 'మన వంద రూపాయలు సమాజం కోసం' గ్రూపు నుండి పదివేల రూపాయల ఆర్థిక సాయంను రేగడి మద్దికుంట గ్రామానికి వెళ్లి నీడ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్‌గౌడ్ చేతులమీదగా అందించారు.ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ధీనగాథలు ఎక్కడ ఉన్నా నిజమైన నిస్సహాయ పేషెంట్ల దగ్గరకి నీడ వెళ్లి తప్పకుండా సాయం చేస్తుందని, దానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అని తెలిపారు.సుగణకి తప్పకుండా ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని క్యాన్సర్ చివరి స్థాయిలో ఉన్న సుగుణకి ఆరోగ్యశ్రీ ద్వారా రేడియేషన్ ఉచితంగా చేస్తామన్నా కూడా పరీక్షలు, ఇతర ఖర్చులకు సుమారు రూ.50 వేల నుంచి లక్ష రూపాయలు అవుతాయని వారి కుమార్తెలు ఇప్పటివరకు ఆస్పత్రిలో ఖర్చులు పెట్టారని పేర్కొన్నారు. మా దగ్గర కూడా డబ్బులు లేవని తెలిపారు.దీంతో నీడను సంప్రదించగా రూ.10వేల ఆర్థిక సాయం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీడ సభ్యులు ఎండి రఫీ, స్వర్ణలత, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మనీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం..

**న్యూడెమోక్రసి నాయకులు నరేష్..**



**రామగుండం, జనంసాక్షి :** పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు. బ్రాహ్మనీయ హిందుత్వ పాసిస్టు విదానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని. సిపిఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసి పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈదునూరి నరేష్ అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా. అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలోని పార్టీ కార్యాలయంలో. జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన.సత్యషోదక్ సమాజ్ 153వ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కుల నిర్మూలన సదస్సులో పాల్గొని మాట్లాడారు.మహాత్మా జ్యోతిరావు పూలె. అయన సతీమణి సావిత్రి బాయి ఆనాడు. సమాజంలో ఉన్న కుల. మత దురాచారాలను రూపు మాపటానికి ఎంతో కృషి చేసారని. వారి స్పూర్తితో తో కుల రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలనీ అన్నారు ఈ సదస్సులో నాయకులు రాజేశం. కోడిపుంజుల జ్యోతి. మల్లేష్. పైడిపెల్లి రమేష్.కోడిపుంజుల బుమేష్. తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువతే కీలక పాత్ర

**మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**



**కోనరావుపేట(జనంసాక్షి):** నేటి యువత డ్రగ్స్‌కు గంజాయికి దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు.సుద్దాల గ్రామంలో దొబ్బల స్వామి స్మారక మండల స్థాయి వాలిబాల్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి యువతే రేపటి భవిత అని అలాంటి యువత దేశా నిర్మాతలుగా ఎదగాల్సిందిపోయి గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీని వల్ల వారి మీద ఆధారపడిన కుటుంబాలు వీధి పాలు అవుతున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత యువత మీదే ఉందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని అన్నారు గ్రామంలో తన తండ్రి దొబ్బల స్వామి గారి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ ను వారి కుమారులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు దొబ్బల ప్రవీణ్ మాట్లాడుతూ మా నాన్నగారి దొబ్బల స్వామి స్మారకర్థంగా టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందని మన నాన్న కూడా సామాజిక సేవలో ముందు ఉంటూ అనేక సమస్యలను పరిష్కారించిన వ్యక్తి అని అన్నారు ఈ టోర్నమెంట్ ను నిర్వహించడ జరిగిందని దీనికి మండల వ్యాప్తంగా 20 టీములు రావడం జరిగిందని హెూరాహెూరీగా జరిగినటువంటి టోర్నమెంట్లో మొదటి విజేతగా సుద్దాల నిలిచిందని రెండవ విజేత మామిడిపల్లి జట్టు నిలిచిందని తెలిపారు ఎట్టి టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కర్రోళ్ల భాస్కర్, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి ,మాజీ విద్యా కమిటీ పాఠశాల చైర్మన్ ఎర్రవెల్లి విజయ్ కుమార్, బి యర్ స్ నాయకులు కచ్చకాయల మహేష్, పర్శరం రాకేష్, అన్వేష్,అంజయ్య, కాంగ్రెస్ నాయకులు అవురం సురేష్ ,మాసం జనార్ధన్, నీరటి రవి, బీఎస్పీ నాయకులు నరేష్ ,ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, శ్రామిక మహిళా రాష్ట్ర నాయకురాలు పద్మశ్రీ




**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 28 (జనం సాక్షి)** :పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని శ్రామిక మహిళ రాష్ట్ర నాయకులు పద్మశ్రీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున శ్రామిక మహిళ జిల్లా సదస్సు లో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదిగా హాజరైన పద్మశ్రీ మాట్లాడుతూ శ్రామిక మహిళలు పనిచేస్తున్న చాలా రంగాలు, పని ప్రాంతాలు, ప్రదేశాలలో కనీసం బాత్ రూమ్ ల సౌకర్యం కూడా ప్రభుత్వం మరియు యాజమాన్యాలు కల్పించడం లేదని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, 2024 సంవత్సరంలో 31 వేల అత్యాచారాల కేసులు దేశంలో నమోదయ్యాయని ప్రతి 17 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి పని ప్రదేశంలో కంప్లైంట్ బాక్స్ లు ఏర్పాటు చేయాలని ఉన్నా అది అమలుకావడం లేదని విమర్శించారు. మహిళలను ఐక్యం చేసి వారిని హక్కుల కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న నయా ఉదారవాద విధానాలు కార్పొరేట్-మతోన్మాదుల ప్రయోజనాల కోసమే దోహదపడుతున్నాయని, మొత్తం కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు మహిళలు మరింత హీన స్థితికి దిగజారే విధానాలను తీసుకొస్తున్నారని అన్నారు. శ్రమను గౌరవించకపోవడం, గౌరవప్రదమైన వేతనాలు నిర్ణయించకపోవడం వారి విధానంగా మారిందని, దీంతో పాటు శ్రమ చేసే శ్రామిక మహిళలను గౌరవించడం లేదన్నారు. పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళల హక్కులను హరిస్తున్నారని, వారికున్న కొద్దిపాటి చట్టాలను రద్దు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే పారిశ్రామికవేత్తల లాభాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తెచ్చారని, ఈ నాలుగు లేబర్ కోడ్ల వల్ల ఇప్పటికే ఉన్న మెటర్నిటీ బెనిఫిట్స్, క్రెచ్ల ఏర్పాటుకి ప్రమాదం ఏర్పడిందన్నారు. రాత్రి షిఫ్ట్ లలో మహిళల చేత రాత్రి 9 గంటల నుండి ఉదయం 7-00 గంటల వరకు పని చేయాలని షరతులు పెట్టారని అన్నారు. భూగర్భ గనుల్లో సైతం పనులు పురమాయించాలని నిర్ణయించారని, అత్యధికులు మహిళలు పనిచేసే బీడీ, భవన నిర్మాణం రంగాలకున్న సెస్ యాక్ట్ లను రద్దు చేశారని, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం పథకం, ఆర్పి, ఐకెపి విఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్, మెడికల్ %డ% హెల్త్ 2వ ఏఎన్ఎం, యూరోపియన్ ఏఎన్ఎం లాంటి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడానికి నిరాకరించారన్నారు. వీరికి కనీస వేతనం, పని గంటలు, ఉద్యోగ భద్రత, పెన్షన్, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యాలన్నింటినీ నిరాకరించే విధంగా లేబర్ కోడ్ లలో పొందుపర్చారని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మ ఆటలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాటలు పాడుతూ ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సిఐటియు జిల్లా కోశాధికారి స్వర్ణ, జిల్లా నాయకులు రేణుక, సుకన్య, భారతి, హర్ష, నాగం శాలిని, జరీనా, తనూజ, బాలామణి సుమలత, లలిత, సరిత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మోహన్, జంగం గంగాధర్, కటారి రాములు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి శిల్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు రాజేందర్ నాథ్ సేవలు అభినందనీయం

## జడ్పిటిసిల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 28 జనం సాక్షి...**ఎల్లారెడ్డికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,ఎన్.యు.జే (ఇండియా )ఉపాధ్యక్షులు వి.రాజేందర్ నాథ్ 41ఏళ్ళు పాత్రికేయ వృత్తితో పాటు జర్నలిస్ట్ సంఘం ప్రతినిధిగా జాతీయ స్థాయికి ఎదిగి సేవలు అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర జెడ్పిటిసిల ఫోరమ్ మాజీ ప్రధాన కార్యదర్శి, నాగిరెడ్డిపేట మండల బిఆర్ఎస్ నేత ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి అన్నారు.ఆదివారం సీనియర్ పాత్రికేయుడు రాజేందర్ నాథ్ అందిస్తున్న సేవలకు ప్రముఖులతో కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి చేరుకోవడం ఆయన నీతి నిజాయితీకి నిదర్శనము అన్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై ఇప్పటికి 3 సార్లు గవర్నర్లను,కేంద్రమంత్రికి కలిసి వినతులు ఇచ్చారన్నారు.అనంతరం ఎల్లారెడ్డి ఎస్.టీ.ఓ పరిధిలోని పెన్షనర్స్ ఫోరమ్ అసోసియేటెడ్ అధ్యక్షుడు,ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నక్సలైట్లు పోలీసులను,అటవీ శాఖ సిబ్బందిని కిడ్నాప్ చేసిన సమయంలో నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలకు పంపిన టీంలో సభ్యునిగా ఉండి ప్రశంసలు పొందరన్నారు.ఉగాది పురస్కారాల్లో రాష్ట్ర స్థాయిలో తమిళనాడు గవర్నర్గా రోషయ్య ఉన్న సమయంలో అయన చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్నరన్నారు.కేంద్ర ప్రభుత్వ దేశస్థాయిలో తమిళనాడు,కర్ణాటక అణువిద్యుత్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కి ఎంపికైన వారిలో ఒకరని అన్నారు.ఇటీవల తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన విషయాన్ని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నామ శ్రీనివాస్ రావు,మాజీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం బాల్రెడ్డి,ప్రముఖ వ్యాపారాలు పద్మ చంద్ర శేఖర్,బాల్ రాజ్ తదితరులు వున్నారు.

# ముస్తాబాద్‌కు గర్వకారణం చుంచు జితేందర్ గ్రూప్,2 లో సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక




**ముస్తాబాద్ సిస్టంబర్ 28( జనం సాక్షి):** ముస్తాబాద్ గ్రామానికి చెందిన చుంచు జితేందర్ తాజాగా విడుదలైన టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో సబ్ రిజిస్ట్రార్ (రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్) పదవికి ఎంపికయ్యారు. ఆయన ఈ విజయాన్ని తన తల్లిదండ్రులు చుంచు మల్లయ్య, సునంద దంపతులకు అంకితం చేశారు.జితేందర్ విద్యార్హతలు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినవే. ఆరో తరగతి నుండే నవోదయ విద్యాలయం చొప్పదండి లో చదువుకున్నారు. పదవ తరగతిలో సి బి ఎస్ ఈ విధానంలో 10,10 జిపిఏ సాధించడమే కాకుండా, తదుపరి ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేశారు.ఇప్పటికే జితేందర్ అనేక పోటీ పరీక్షల్లో తన ప్రతిభను నిరూపించుకున్నారు. గతంలో టీఎస్‌పీఎస్సీ అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు కూడా ఎంపికయ్యారు. అంతేకాక, సెంట్రల్ గవర్నమెంట్ సిజిఎల్, లో కూడా అర్హత సాధించారు. ప్రస్తుతం ఆగస్టులో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్ష కూడా రాశారు.ఈ విజయాల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, తమ్ముడి సహకారం ఎంతో ఉన్నాయని జితేందర్ గుర్తు చేశారు.

# కలరహిత సమాజం కోసం పోరాడుదాం- పి రామకృష్ణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (జనం సాక్షి)** మహాత్మ జ్యోతిరావు పూలె స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం పోరాడుదామని సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ ఎం.ఎల్. మాస్ లైన్ కామారెడ్డి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో జరిగిన సభలో సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. పి రామకృష్ణ మాట్లాడుతు.దేశంలో కులం ఆనవాళ్లు మనం రాకెట్ యుగంలోకి వెళ్లిన ఇంకా కొనసాగడం సిగ్గుచేటు అన్నారు. ఉన్నత కులాలుగా చెప్పుకుంటున్న వారు తమ పేర్ల వెనకాల తోకలు తగిలించుకుంటే కుల పీడితులు సహితం కులం తోకల్ని తగిలించుకోవడం కులం పోకుండా చేయడమేనన్నారు. ప్రభుత్వాలు సహితం ఓట్ల కోసం కుల రాజకీయాలకు పూనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజకీయ కుల ఉచ్చులో పేదలు, శ్రమజీవులు పడకూడదు అన్నారు. కొందరు తమ పబ్బం గడపడానికి కులం ను బలోపేతం చేయడానికి మనువాదం ను ఎత్తుకున్నారు అన్నారు. బిజెపి సహితం అగ్రవర్ణాల పక్షం నిలబడి మనువాదం ను అమలు చేయడానికి పూనుకుం టున్నారు అన్నారు. ఈ బిజెపి కుల ఉన్మాదంకు వ్యతిరేకంగా పోరాడవల్సినఅ వసరం ఎంతైనా అవసరం అన్నారు. కులరక్కసిని తరిమి వేయడానికి యువత కులగణన బద్ధులు కావాలి అని ఆయన పిలుపును ఇచ్చారు.కార్యక్రమంలో సీపీఐఎం.ఎల్. మాస్ లైన్ జిల్లా నాయకులు ఏ ప్రకాష్, కిషోర్ , పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు జి సురేష్, నాయకులు అనీష్, రాజు పిడిఎస్యు డివిజన్ నాయకులు, శ్రీకాంత్. విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రిలింగ రామేశ్వర దేవాలయంలో పూజలు చేసిన ఆర్డీవో పార్థసింహారెడ్డి



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 28 జనంసాక్షి** మండలంలోని తాండూర్ గ్రామ శివారు పరిధిలోని మంజీరా నది ఒడ్డున వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం,మహిమాన్విత శివలింగం గల త్రిలింగ రామేశ్వర దేవాలయాన్ని ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేయడం జరిగింది.అనంతరం ఆర్డీవో పార్థసింహారెడ్డి కుటుంబ సమేతంగా లింగాష్టక పారాయణం కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగింది.ఆలయ కమిటీసభ్యులు ఆర్డీవో పార్థసింహారెడ్డికి ఆలయ చరిత్రను వివరించి ఘన సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ స్థితిగతులు గురించి ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు.మంజీరా నది ఒడ్డున వెలసిన ఈ మహిమాన్విత పుణ్యక్షేత్రం కుటుంబ సమేతంగా సందర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, తెలిపినారు.ఇంత మహిమగల దేవాలయం ప్రాచర్యంలోకి వచ్చి భక్తులందరికీ అందుబాటులోకి వస్తే చాలా బాగుంటుందనన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో సూర్యకాంతి పడే అద్భుత దృశ్యాన్ని ఆర్డీవో పార్ధ సింహారెడ్డి వీక్షించి అప్పటి అద్భుత నిర్మాణ సౌశీల్యాన్ని కొనియడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు, సభ్యులు దివిటీ కిష్టయ్య,సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

**ఆర్మూర్, సెప్టెంబర్ 28 ( జనంసాక్షి):**సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం,పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు హిందువుల ఐక్యతకు ప్రతి ఒక్క కుటుంబంలో పాటించాలని ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ సహ కర్యవహ వరంగంటి శ్రీనివాస్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ఆర్ఎస్ఎస్ పెద్ద బజార్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆలూరు రోడ్ గురడి సంఘంలో విజయదశమి ఉత్సవంలో భాగంగా వారు మాట్లాడారు.1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో,విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు,హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు.దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.



## సీఎం సహాయ నిధి పెరిక పల్లిలో చెక్కుల పంపిణీ



**సైదాపూర్ సెప్టెంబర్ 28( జనం సాక్షి)** మండలంలోని పెరిక పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మానవీయతకు మెరుగులు వేసే విధంగా సహాయ చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యుల చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో హర్షాతిరేకాలను రేకెత్తించింది. పెరిక పల్లి గ్రామానికి చెందిన పోతరాజు యశ్వంత్ వర్మ శ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం 60,000 /-ఈ చెక్కును గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కాశవేణి రవీందర్, కానుగంటి బిక్షపతి,డాక్టర్ శ్రీనివాస్,ఈశ్వరయ్య,కానుగంటి తిరుమల్,పోతరాజు అనిల్ ఆధ్వర్యంలో అందచేశారు.ప్రభుత్వం అందిస్తున సహాయ నిధులు అనేకమందికి భరోసా కలిగిస్తున్నాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడ్డ ప్రజలకు వెలుగును చేకూర్చే ప్రయత్నంలో ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ అభినందనీయం అని వారు పేర్కొన్నారు.

## యాంటీ రేబిస్ టీకాలపై అవగాహన శిబిరం



**ఆర్మూర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధుల్లో రేబిస్ వ్యాధి ప్రమాదకరమైందని ఆర్మూర్ పశు సంవర్ధక శాఖ మండల అధికారి లక్కారం ప్రభాకర్ చెప్పారు.ఆర్మూర్ ఏరియావెటర్నరీ ఆస్పత్రిలో యాంటీ రేబిస్ టీకాలపై ఆదివారం అవగాహన శిబిరం నిర్వహించారు.వీధి కుక్కలతో పాటు,పెంపుడు కుక్కలకు కూడా యాంటీ రేబిస్ టీకాలు ముందస్తుగా వేయించి రేబిస్ వ్యాధి వ్యాప్తిని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ శిబిరంలో స్థానిక,విదేశీ జాతులకు చెందిన 26 కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీ కింద పడి బాలుడు మృతి



**ముత్తారం సెప్టెంబర్ 28(జనంసాక్షి)**ఆటో ట్రాలీ కింద పడి రెండున్నర ఏళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలకేంద్రం లో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తిరుహరి శ్రీనివాస్ మంజుల ల కుమారుడు ఆయన్ సిద్దార్థ్ ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన జంపయ్య అనే వ్యక్తి స్క్రాప్ ఆటో ట్రాలీ కాళీ సీసాలల లోడ్ వేసుకోని వెనుక కు తీస్తుండగా వెనుక బాలుడు టైర్ కింద పడడంతో తీవ్ర గాయల పాలయ్యడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రి కి తరలించగా మృతి చెందినట్టు తెలిపారు. సంఘటన స్థలంను ఎస్సై రవికుమార్ పరిశీలించి వివరాలు సేకరించారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మంకమ్మతోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి మానేర్ స్కూల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాననీయ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. ఎన్నో విదేశీ శక్తులు మన దేశ ఐక్యతను దెబ్బ తీయాలని అలాగే మన అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. సామాజిక పరివర్తన, దేశ అభివృద్ధి కొరకు భారతీయులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం , పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోడ్డు స్వప్నాలు శాఖలో పని చేసి రిటైర్ అయిన ఎరుకల రమేష్, పురప్రముఖులు, స్వయంసేవకులు పాల్గొన్నారు.

## మంజీర ప్రవాహానికి నీట మునిగిన పంట పొలాలు పరిశీలించిన ఆర్డీఓ



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 28 జనం సాక్షి...**ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలతో సింగూరు ప్రాజెక్టులోనికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో సింగూరు ప్రాజెక్టు నుండి దిగువకు నీటిని విడుదల చేయగా మంజీరా నది ఉధృతంగా ప్రవహించడంతో నిజంసాగర్ బ్యాక్ వాటర్ పోటెత్తడంతో నాగిరెడ్డిపేట్ మండల పరిధిలోని సుమారు 5000 ఎకరాలకు పైగా వరి పంటలు ముంపుకు గురయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆదివారం ముంపు ప్రాంతాలను పర్యవేక్షించారు.మండలంలోని తాండూరు,వెంకంపల్లి గ్రామాలలో ముంపుకు గురైన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డి నష్టపోయిన పంట వివరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి నివేదికలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు.అనంతరం ఆర్డీవో పార్థ సింహారెడ్డి అక్కంపల్లి కిచ్చన్నపేట నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అకాల వర్షాలతో రైతులు ప్రజలు అల్లాడిపోతున్నారని వానదేవుడు కరుణించి వర్షాలు తగ్గించి రైతులను ప్రజలను కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు.మరియు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ సైతం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,నాయకులు రెడ్డి,సురేందర్,పీర్ రెడ్డి,దివిటి కిష్టయ్య, కుమార్, వెంకటరామి రెడ్డి,జైపాల్ రెడ్డి,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ భక్తితో పాటు దేశ భక్తి కలిగి ఉండాలి



**మెట్ పల్లి, సెప్టెంబర్ 28(జనం సాక్షి)**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆజాద్ బస్తి యొక్క ఆరెసెస్ శతాబ్ది ఉత్సవాలు, దసరా ఉత్సవాన్ని స్వయం సేవకులు ఆదివారం ఎమ్మెస్సార్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య వక్త గంటా తిరుమలజీ మాట్లాడుతూ సమాజంలో దైవభక్తితో పాటు దేశభక్తిని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. ఆర్ఎస్ఎస్ 1925 వ సంవత్సరంలో విజయదశమి నాడు డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించారని ఈ 100 సం.లు గా దేశ భక్తులు గా అనేక మంది యువతను ఆరెసెస్ తయారు చేస్తుంది అని అన్నారు. ఈ 100 సంవత్సరాల కాలంలో అయోధ్య లాంటి గొప్ప ఉద్యమాన్ని నిర్వహించి రామ మందిరాన్ని నిర్మించామని తెలిపారు అలాగే ఏడు కొండలను రెండు కొండలు గా అప్పటి ప్రభుత్వం చేసినప్పుడు పెద్ద ఎత్తున స్వయం సేవకులు ఉద్యమం చేసి తిరిగి ఏడుకొండలుగా జీవో వచ్చేటట్లు పోరాటం చేశారు. అన్నప్పుడు ప్రజలలోరామ సేతు ఉద్యమంలో కూడా సంఘ్ విశేష కృషి చేసింది. ఈ 100 సం.కాలంలో సందర్భంగా సంఘ్ పంచ పరివర్తన అనే కార్యక్రమాన్ని చేపట్టింది.నీ కుటుంబాన్ని కాపాడుకోవాలి సమాజంలో అందరినీ సమదృష్టి తో చూడాలి.కుల బేధాలు లేకుండా చూడాలి సమత, మమత, ఏకత మనలో ఉండాలి.నీ చుట్టూ ఉన్న ప్రకృతి నీ, పర్యావరణాన్ని కాపాడుకోవాలి కులాల వారీగా విడదీయాలని సమాజము లోకొందరు చూస్తున్నారని అలాంటి దుష్ట శక్తుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలన్నారు.స్వదేశీ వస్తువులను సాధ్యమైనంత వరకు మన వస్తువులనే మనం వాడాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలోఆర్మూర్ పోచయ్య, తోపారపు నాగయ్య, మానాల రాజారం, సొప్పరి శ్రీనివాస్, రమాకాంత్, భరత్, వంగరి మధుసూదన్ తోపారపు రాజేందర్, పూదరి నరేందర్ గౌడ్, తోకల సత్యనారాయణ, ద్విజేంద్రనాథ్, బత్తుల జగదీశ్వర్ గౌడ్, కోయల్కర్ రాజ్ కుమార్ తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు.

## గణంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు



**పిట్లం సెప్టెంబర్,28(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఆర్ ఎస్ ఎస్ శివాజీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు గణంగా నిర్వహించారు ఈ సంస్థ 1925 సంవత్సరంలో డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ ప్రారంభించారు. పిట్లం స్వయం సేవకులు దుర్గామాత మరియు శాస్త్ర పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు బాగాధ్వజానికి ధ్వజ ప్రాణమ్ చేసి వ్యాయామం యోగ మరియు ఆసన్ ప్రదర్శన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్కార్ భారతి తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ప్రధాన వక్త జెపి నిరంజన్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవ మరియు హిందూ జాతీయ వాద సంస్థ అని అన్నారు ప్రతిరోజు ఒక గంట సమయంలో శాఖ ద్వారా లక్షలాది స్వయం సేవకులు అవుతున్నారు ఆర్ఎస్ఎస్ కు అనుబంధంగా దేశవ్యాప్తంగా సుమారుగా 50 పైగా పరిహార క్షేత్రాలు పనిచేస్తున్నాయి అని అన్నారు. చివరగా సంఘ ప్రార్థన నమస్తే సదా వత్సలే మాతృభూమి అంటూ కార్యక్రమం పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో విభాగ్ సహ ధర్మ జాగరణ ప్రముఖ్ కోట రాజులు, జిల్లా ప్రచార ప్రముఖ్ ఉడుగుల రాము, ఖండ కార్యవాహ రాజగిరి మహేష్, మరియు పిట్లం ఖండ స్వయం సేవక్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ముంపు గ్రామాల ప్రజలను తరలించిన రెవెన్యూ అధికారులు



**బోధన్, సెప్టెంబర్ 28 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం లోని ముంపు గ్రామం ఆయిన హంగర్గ గ్రామ ప్రజలను రెవెన్యూ అధికారులు తరలించారు. నిజాంసాగర్ నీటి విడుదల శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల హంగర్గ గ్రామం వరకు నీరు రావడంతో బోధన్ తహశీల్దార్ విఠల్, ఆర్ఐ గంగాధర్, బోధన్ పోలీసులతో పాటు నాయకులు ప్రజలను అప్రమత్తం చేసి గ్రామస్తులను తరలించారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్ గేటు వద్ద జాతీయ ప్రధాన 161 రహదారిపై ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు జమీందార్ సత్తయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిషేధిత వస్తువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండా లని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, వెంకటే శ్వర్లు, జైపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## పలు గ్రామాలకు ఎంపీ నిధుల మంజూరు

**నిజంసాగర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ నిధులనుండి జుక్కల్ నియోజకవర్గంలోని నిజాం సాగర్,మహమ్మద్ నగర్ మండలాల్లోని మాగి, వడ్డేపల్లి, నర్వ గ్రామాలకు 50 లక్షల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ బస్టాండ్ కొరకు ఐదు లక్షల రూపాయలు, మాగి బస్టాండ్ దగ్గర హైమాస్ లైట్ లు పెట్టుటకు మూడు లక్షలు, వడ్డేపల్లి పాపేశ్వరం మందిరం వద్ద హైమాస్ లైట్లు కొరకు రెండు లక్షలు కేటాయించారు మహమ్మద్ నగర్ మండలములోని నర్వ గ్రామంలో గంగపుత్ర సంఘం కమిటీ హాల్ కొరకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. దీంతో ఎంపీ సురేష్ షట్కర్ కు రెండు మండలాల ప్రజల తరపున ఎంపీ సురేష్ షెట్కర్ కు నిజాంసాగర్ %వఞ% జెడ్పిటిసి చీకోటి నాగలక్ష్మి జయ ప్రదీప్, ఎస్.కె గౌస్, భూమా గౌడ్, వెంకట్ గౌడ్, నర్వ గంగపుత్ర సంఘం నాయకులు గుల్ల అంజయ్య, గుల్ల సంతోష్, రమేష్, పెద్ద అంజయ్య, సిద్దు, కిష్టయ్య, సాయిలు, ఉపేందర్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

### ఆర్.ఎస్.ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు . బూర్ల దక్షిణామూర్తి

మంథని, (జనంసాక్షి) :



వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ బూర్ల దక్షిణామూర్తి తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ కమాన్ పూర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆదివరహ దేవాలయ ప్రాంగణం లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవహ్ గడ్డి రమేష్, ఖండ కార్యవహ్ బత్తుల సమ్మన్న, జంగపల్లి రాజేష్, తణుకు సుధాకర్, గజ్జెల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'మన్ కి బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు

కోనరావుపేట మండల కేంద్రంలోని నిమ్మపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు 'మన్ కి బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, భగత్ సింగ్ గురించి చాలా చక్కగా వివరించారు. అలాగే ఎల్ టి కమాండర్ రూప గురించి వారు భారతీయ నావిక దళంలో 45000 కిలో మీటర్ల దూరం ప్రయాణం గురించి వివరించారని, ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ, బీజేపీ ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ నాయకులు జివ్వజి తిరుపతి గౌడ్,కుశ సురేష్, నాగరాజు పాల్గొన్నారు



# మాతృభూమి సేవ కోసమే ఆర్ఎస్ఎస్

### జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి..




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
భారతదేశాన్ని ఆర్ఎస్ఎస్ మాతృభూమిగా భావిస్తుందని, మాతృభూమి సేవకోసమే వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి తెలిపారు. తిమ్మాపూర్ ఖండ విజయదశమి ఉత్సవము ఆదివారం రోజున మహాత్మ నగర్ లో గల శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ... సంఘం ప్రారంభించి ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. దేశంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శాఖలు కొనసాగుతున్నాయని, కోట్లాదిమంది స్వయం సేవకులు నిరంతరం సమాజ, దేశసేవ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని ఆర్ఎస్ఎస్ భావిస్తుందన్నారు. అందులో భాగంగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ లను వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవంలో భాగంగా స్వయం సేవకులు తమ తమ ప్రాంతాలలో పంచ పరివర్ధన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ఆధ్యాత్మిక గురూజీ , శ్రీ గోకులం గోశాల వ్యవస్థాపకులు రాకాడి మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ఆయుధ పూజ, అందరికీ "షమ్మీ బంగారం" అందించారు. ఈ కార్యక్రమంలోఖండ కార్యవహ్ ఆవుల కుమార్ జి, ఖండ శరీరక్ ప్రముఖ్, కొయ్యడ రవిచంద్ర, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కొంటు సంపత్, ఖండ సేవా ప్రముఖ్ గాజుల అజయ్, రావుల సత్యనారాయణ, మురళి, తిమ్మాపూర్ ఉపమండలం ప్రముఖ్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.



## గుండె వ్యాధుల నివారణ దినోత్సవంపై అవగాహన

### సత్యసాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :**
గుండె జబ్బుల పై వివిధ రకాల కార్యక్రమాల ద్వారా అవగాహన ప్రజల్లో ఎలాగైతే తీసుకోస్తున్నారో అదే మాదిరిగా ఆదివారం ప్రపంచ గుండె వ్యాధుల నివారణ దినోత్సవం సందర్బంగా శ్రీ సత్యసాయి మందిరం నుండి భారీ ర్యాలీ పలు వీధుల గుండా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిధిగా హాజరైన డాక్టర్ రామలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి రోజు అరగంటపాటు నడువాలని సూచించారు. అదే విధంగా ఏమైనా గుండె సమస్యలు ఉన్నట్లయితే డాక్టర్స్ వద్దకి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఏక్కడైన ఉచిత గుండె జబ్బుల శిభిరాల నిర్వహిస్తే అక్కడకి వెళ్లితే అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహి ంచి మందులు అందజేస్తారని తెలిపారు. ఈ ర్యాలీలో సభ్యులు మహేందర్ రెడ్డి, బానాల లక్ష్మీనారాయణ, మల్లయ్య, అమ్మనగంటి శ్రీనివాస్, కిష్టయ్య, టీ. శ్రీనివాస్, హర్షిత్ రెడ్డి, రాజయ్య, లింగమూర్తి, నర్సింగరావు, సమ్మయ్య, మంజుల, రజిత, బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

### - నేత్రదాత పెండ్లి బుచ్చిరెడ్డి సంస్మరణలో వక్తల పిలుపు
### - కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం

యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :
అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామానికి చెందిన పెండ్లి పుచ్చిరెడ్డి రైతు ఇటీవల మృతి చెందగా. కుటుంబ సభ్యులు బుచ్చిరెడ్డి నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మృతుని నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూక రమేష్, సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా బుచ్చిరెడ్డి నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని, భార్య, కుమారులు పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెల్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. లింగమూర్తి నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారి బంధువులలో 20 మంది నేత్ర అవయవ దేహదానాలకి ముందుకు రావడం జరిగిందని వారికి డోనార్ కార్స్ అందించడం జరిగిందని తెలిపారు.. నేత్రదాత కుటుంబ సభ్యులను, నేత అవయవ దేహదానాలకు ముందుకు వచ్చిన వారిని జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు లగిశెట్టిచంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రామగిరి మండల అధ్యక్షులు గంట వెంకట రమణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజీనామా సదాశయ బాధ్యులు మహేందర్ రెడ్డి, లగిసెట్టి మధు, ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

